★ ★ అతడు అనుకున్నాడు ★ ★
ఆమె అనుకున్నది
నేను అనుకున్నాను

# చిత్రాతి చిత్రమయిన ఒక గాథ

* ఎం. పి. రావు *

●

[ఈ కథానిక 'మాయ' అను హిందీ మాసపత్రికలో 'అచారజ్' అను పేరుతో లోగడ ప్రచురితమైనది. ఆ కథకులే దీనిని తెనుగునకు అనువదించి ఆనంద వాణికి ప్రచురణార్థం పంపారు. తెనుగు కథకుడు ఈ కథను ఆదిలో పరభాషలో రచించి ఆమీద మాతృభాషలోకి అనువదించినది ఒక విశేషము. విజ్ఞులు పరిశీలింతురుగాక ! —సంపాదకుడు]

చెప్పొద్దూ !

రామబ్రహ్మమూ, రాధా మాట్లాడుకోవటం లేదని పురుషోత్తం చెప్పగానే నా వళ్ళు జలదరించింది.

అలా జరుగుతుందని నేననుకోలేదు. అనుకునేందుకు సాహసించలేకపోయాను. గతంలో గడచిన అనుభవాలలో అలాంటివి లేకపోవటంవల్లను గాదు; అలా జరగటం అసంభవం అనీ గాదు.

ఊళ్ళో వాళ్ళందరూ వింతవింత కథలు చెప్పుకున్నారు వాళ్ళనుగురించి. ఆ కథలు వాళ్ళను విడదీస్తాయన్న నమ్మకం కథలు కల్పించినవాళ్ళకు లేకపోయినా, విన్నవాళ్ళకుమాత్రం కలిగింది. అంచనాలన్నీ అందలా లెక్కలు పారిపోతున్నయ్యని తెలిసికోగలిగాను ఆ వూరి పెద్దమనుష్యులు. 'ఐనా మళ్ళీ తిరిగి సవారీబండిలో వూరిబయట విడకూడదా ?' అన్నంత ఆశ పెట్టుకోలేను తెలివిగలవాళ్ళవటంచేత. వాళ్ళ నమ్మకం వూరికే పోలేదు. పదుగురనుకోవటంవల్లనేమో ఆమాట 'పాటి'యై కూర్చుంది. కారణాలు వాళ్ళనుకున్నట్లుగా కథలు కాదనుకోండి ! ఏమో, ఏమో భవిష్యచ్చరిత్రకారులు ఆ పని కాస్తా చేసి బుజువు చేయొచ్చును.

తెరవెనుక భాగవతాలూ, తిట్లూ పోట్లాటలూ—యేమీ లేవు. ఓ శుభోదయాన యిద్దరూ లేచి, తీరిగ్గా పళ్ళు తోముకుంటూ "మాట్లాడుకోగూడదు" అని మనసులో అనుకున్నారోయేమో, అంతకంటే మించిజరగడానికి కానీ జరిగివుండేందుగ్గాని యేమీ ఆస్కారమూ, అవకాశమూ లేదంటాడు పురుషోత్తం. నమ్మేందుకు వీల్లేదయ్యా అంటే "నెత్తీ నోరూ కొట్టుకోమ్మంటావా ?" అని అడిగాడు నన్ను.

పురుషోత్తం అంటే సామాన్యుడు గాడు. 'ఘటనాఘటన సమర్థుడు.' ఇద్దరూ—రామబ్రహ్మమూ రాధా—వచ్చి అతనితో హృదయంవిప్పి మాట్లాడారని విన్నతర్వాత "నువ్వు ఘటికుడవయ్యా" అంటే "అంతేనంటావటయ్యా" అంటూ సన్మాన సభలో కవిపుంగవుడిలా ఒక చిరునవ్వు విసిరాడు.

పురుషోత్తం దగ్గరకొచ్చినపుడు రామబ్రహ్మం 'మనిషిలా' లేడు. సముద్రంమీద పేరుకున్న మంచు కరుగుతూన్నట్లుగా వున్నవి అతని కళ్ళు. మనిషి చాలా 'మథన'పడ్డట్లుగా కన్పించాడు. "రాధ నేనంటే యెడమొగం పెడమొగం పెడుతూంది" అని రామబ్రహ్మం అంటూంటే 'గభాలున వేసిన చీకటి తలుపు'లా నైనది అతని ముఖం.

"నేనేపని చేసినా, రాధమంచికోసమే చేస్తానా ? మరెందుకన్నానా ?" అని రామబ్రహ్మం అడిగినపుడు పురుషోత్తం 'తల్లక్రిందు' లయ్యాడు. నలభైపైగా మెట్లెక్కి—, లాయర్ బోర్డు కట్టుకున్న

ర్చున్న పెద్దమనిషి యింత 'అమాయకప్రశ్న' యెందుకు వేశాడో అర్థంకాలేదు పురుషోత్తానికి. చిన్నప్పటినుంచీ, 'కంట్లోపాప'లా, కాపాడుతూ వచ్చినమనిషి 'మంచికోసమే' చేస్తాడు. 'మరెందుకైనా' చేయొచ్చునేమో అనే సందేహం తనకు కలగలేదని నొక్కివక్కాణించాడు పురుషోత్తం.

కాని, తాను పరిచయంచేసిన 'రఘు' మాట వచ్చేప్పటికి తబ్బిబ్బయ్యాడు. ఇంతవరకూ కళ్లకు అడ్డంరాని మనిషికీ, యీ తగవులాటకూ సంబంధమేమిటా ? అని విస్తుపోయ్యాడు. ఆ పరిచయం కూడ 'ఉత్తరపరిచయం'. ఇంత 'పుట్టిముంచు'తుందని కలలోగూడ అనుకోలేదు. ఐనా ఆ వుత్తరాలన్నీ తనూ చూచాడు. 'పరిణామవాదాన్నిగురించీ, సంస్కృతినిగురించీని' రాధగూడా 'మనసు మరుగు'లేకుండా చెబుతూనే వుండేది తనముందూ, రామబ్రహ్మంముందూగూడాను. రఘూగారి అభిప్రాయాలు నాకు బాగా నచ్చాయి... వెధవ చదువులు యెంత చదివితేమాత్రం యేం లాభం ? యూనివర్సిటీలు యిన్ఫర్మేషన్ బ్యూరోవాలయి పోయ్యాయి...ఓ విషయాన్ని సహేతుకంగా విమర్శించి మంచి చెడ్డల జాబితా నిర్ణయించుకొనే స్వతంత్రశక్తి లేకపోయింతర్వాత—" అంటూ. అప్పుడే అన్నాడు రామబ్రహ్మం "పాఠం వప్పచెబుతోందిరా" అని.

జవాబేమి రాయను అని తన్నడిగితే "యేమి రాయాలో తెలిసింతర్వాతనే రాయి. యేమీ మునిగిపోలేదులే" అన్నాట్ట పురుషోత్తం. రామబ్రహ్మంమాత్రం గొణిగాడు పెళ్ళిగానివాళ్లు యెందుకు యిలా ఉత్తరాల భారతం పెంచటం ? అని.

ఆవేళ రాత్రే రఘుకు వుత్తరం వ్రాసేసింది రాధ. "అదిగో నన్నడక్కుండా వుత్తరం రాసేసింది పరాయి మగవాడికి. నేనంటే అంత చులకనైపోయ్యానా ?" అని 'పేద అరుపు' అరిచాడు రామబ్రహ్మం.

పేద అరుపేమిటిరా అని అడిగితే అంతగాక మరెంత. ఆమాట.రాధముందనకుండా, నా ముందనటం దేనికీ అని ముఖం చిట్లించుకున్నాడు పురుషోత్తం.

అంతటితో ఆగలేదు రామబ్రహ్మం. "రేపే




దైనా అనుకోనిది కాస్తా అయి కూర్చుంటే యెవరిమీదికొస్తుంది? మంచికోరే మావాళ్లాంటి మీదికేనా?" అని 'గుచ్చి' మరీ అడిగాడు.

ఆ మాటే రాధని అడిగాడు పురుషోత్తం— "అనుకోనిది కాస్తా అయి కూర్చుంటే..." అని నీళ్లునములుస్తూ.

"అనుకోనిదంతా కావటం ప్రారంభిస్తే— రామబ్రహ్మంతోనే యెందుకాకూడదు?" అంది మా 'గడుసుతనం'గా.

తరువాత, కాస్త నెమ్మదించింతర్వాత చెప్పింది పురుషోత్తంతో:


"రామబ్రహ్మం మంచివాడు కాదనన్నేను. ఈ నాటికీమాత్రం జ్ఞానం సంపాయించానూ అంటే, చిన్నప్పట్నుంచీ నేనంటేనూ, నా భవిష్యత్తంటేనూ రామబ్రహ్మంచూపిన శ్రద్ధేనని వప్పుకుంటాను. వచ్చిన చిక్కేమిటంటే- అతను అపరిమితమైన స్వార్థి...దానికి తోడు తనకంటే గొప్పవాళ్లున్నారని వప్పుకునేందుకు భయపడతాడు. ఆ తెలివిగలవాళ్లతో నాకు పరిచయం యేర్పడితే తన్ను మర్చిపోతానేమోనని దిగులు. అంచేత యితరుల్తో యెవరితోనూ మాట్లాడగూడదని 'లా' వేస్తున్నాడు. వున్నమాటంటే వులిక్కిపడతాడు. నేనంటే వున్న ప్రేమకంటే నేను తన్ని గౌరవిస్తూన్నానన్న సంతృప్తి, గర్వమూ ఎక్కువ అతని దృష్టిలో. తనలో ఆ లోపమున్నదని తనముందే వొప్పుకునేందుకు బిడియపడుతున్నాడు. ఆత్మవంచన చేసికుంటున్నాడు. నేననేదేమిటంటే ఆ బిడియాలూ, ఆత్మవంచనలూ మాని తను సరిగ్గా యేమనుకుంటున్నాడో యెందుకలా అనుకుంటున్నాడో విమర్శించుకున్ని తప్పైతే సరిద్దుకోమని. అందుకతను ముందంజవేయటంలేదు సరికదా వెనకడుగువేస్తున్నాడు. ఇంకేముంది...మరీ వూబిలో దిగబడిపోతాడు."

పురుషోత్తానికదంతా 'విడ్డూరం'గా కనిపించింది. తానడిగినదానికి సూటి సమాధానం రాలేదనిపించింది.

"అది అర్థమయ్యేందుకు ఫ్రాయిడ్డు తాతగారి దగ్గరనుంచీ, బయలుదేరిన మనస్తత్వవాదుల పుస్తకాలన్నీ చదవాలేమో ననుకున్నా" అన్నాడు, అయితే అర్థమయినట్లే ననుకున్నా నేను.

సరే. ఎలాగో 'తంటాలు' పడ్డాడు పురుషోత్తం. రాధ వున్నదనుకున్న గర్వం రామబ్రహ్మం

— మంచి ఊహ —



"ఒరే గంగన్నా; అయ్యగారు ఆఫీసునుంచి ఇంకా రాలేదురా, అక్కడ పైపుకొట్టే అమ్మాయిని అడిగిరా ఆయన ఎక్కడికి వెళ్లారో తెలుస్తుంది."

"ఔనమ్మా, బాగా సెలవిచ్చారు. అయ్యగారిందాకా ఆ మిస్సమ్మతోటి వెళ్లారు. అంచేత దారక్కడి కెళ్లాలో ఆ యమ్మకు తెలిసుండాలి."

లో వున్నదని తాను అంగీకరించలేనన్నాడు రాధతో. తానలా అనుకోవటంలేదని రాధ నమ్మేట్టుగా చెప్పాననుకున్నాడు.

రామబ్రహ్మం హృదయం మధ్యనుంచీ లేచిన కెరటం, రాధ భవిష్యత్తునుగురించి, చాల మంచిగా-ఊగిన తుపాన్ను లేపివుంటుందని తానభిప్రాయపడుతున్నట్టుగా, రాధ అభిప్రాయపడేటట్లుగా చెప్పాననుకున్నాడు పురుషోత్తం.

ఇక, రామబ్రహ్మంతో— ఇంతకూ తాను - అంటే పురుషోత్తం-పరిచయం చేసిన రఘునుగురించి సంశయించటంవల్ల యీ 'రాద్ధాంతం' జరిగింది అని ఒప్పించాడు. తన మాటలు విన్న తర్వాత "సిమెంటుచేసిన రోడ్డు"లా రామబ్రహ్మం కన్పించటంచేత ఒప్పుకున్నాడని అనుకోక తప్పింది గాదట.

కథ అక్కడ అంతమైతే యేమంత 'గందర

గోళం' వుండేది గాదు. మాటలు సాగాయి కాని మనసులు సాగలేదు. వేసవికాలంలో దుమ్ము రేగిన బళ్ళగాడిలో వెళ్ళి బండి నడచినట్లుకూడ లేదట...

వేరుపడిం తర్వాత ముడివేసినా ముడి ముడిగానే వుంటుదన్నదట-రాధ యేదో మాటల సందర్భంలో పదిమంది కలిసి మాట్లాడుకునేప్పుడు.

రామబ్రహ్మం 'భుజాలు తడుము'కున్నాడు. తడుముకున్నాడని రాధ అనుకుంది. పురుషోత్తం అనుకున్నాడు. మిగతా వాళ్ళకి 'గొడవ' యేమీ తెలియకపోవటంవల్ల యేమీ అనుకోలేదు. ఏమీ అనుకుని వుండరని వీళ్ళు ముగ్గురూ అనుకున్నారు.


'నుక్కిన పేను'లా భుజాలు తడుముకున్నా యిబ్బంది వుండేది కాదు. వచ్చిన చిక్కేమిటంటే మానవుడు 'బర్వ్ టట్' అయ్యాడు. చిన్నపిల్లాడిలాగున్న తనతో సినిమాకు వెళ్ళేందుకు శంకించి, 'గడకర్రలా' పెరిగిపోతూన్న పురుషోత్తంతో వెళ్ళటమేమిటి అన్నే సందేహాన్ని వెళ్ళగక్కాడు, తను 'చిన్నపిల్లవాడే'నా అని మాత్రం సందేహించలేదు. 'భగవంతుడి దయవల్ల' ఆ సందేహం కలిగితే, రెండో సందేహాన్ని తప్పక తీసేసివుండేదని పురుషోత్తం అభిప్రాయం.

పురుషోత్తానికి ఆ సందేహాన్ని చవి చూడగానే వళ్ళంతా "చీమలూ, జెఱ్ఱులూ" ప్రాకినట్లయ్యింది. రాధకు "చుఱ్ఱు" మన్నది. లేకుంటే అంత ఘాటుగా..."మనుషులు తమల్ని తామే మోసగించుకుంటూ యితరుల్ని బాధిస్తున్నామని అనుకుంటారు...లేని గాయంమీద వుప్పు జల్లినా కారం జల్లినా మంట యెలా పుడుతుంది?" అని అనివుండదు.

ఇంతవరకూ యెవరినీ అసహ్యించుకోలేదు రాధ. అసహ్యించుకున్నట్లు పురుషోత్తానికి తెలియదు. జాలిపడేది యితరుల్ని, వాళ్ళలో బాచీపెట్టి వేసుకూర్చున్న లోపాల్ని చూచిం తర్వాత. అందులో యేమీ "యెక్కువ పుజాయింపనేది లేదు" అని మా గట్టిగా చెప్పాడు పురుషోత్తం.

"ఆత్మవంచన యినుముకు పట్టిన తుప్పులా పెరిగి, ఆత్మనే తినటం మొదలుపెడుతుంది. ఇంకా మనిషి నిచ్చెనమీదినుంచి జారటం ప్రారంభిస్తే, నిచ్చెన వదిలి నేలమీద పడి తల బొప్పికట్టేదాకా జారుతున్నాననే స్పృహకూడా లేకుండా జారుతుంటాడు" అన్నది రాధ.

పురుషోత్తానికి "మన్ను తిన్న"ట్లయ్యింది. నిద్రపోతున్నానా? అని గిల్లి చూసుకున్నాడు. నిద్రపోవటం లేదని నిర్ణయించుకున్నాడు. ఎవరో గ్రామఫోను పెట్టినట్లుయ్యింది, "వచ్చిన చిక్కేమిటంటే అతను అపరిమితమైన స్వార్థి...వున్న మాటంటే వులిక్కిపడతాడు. నేనంటే వున్న ప్రేమకంటే నేను అతన్ని గౌరవిస్తూన్నానని అతను పడే సంతృప్తి, గర్వమూ యెక్కువ అతని దృష్టిలో...బిడియపడుతున్నాడు. ఆత్మవంచన చేసుకుంటున్నాడు. మరీ వూబిలో దిగబడిపోతాడు" అని చెవులు 'గింగురు' మన్నట్లుగా వినబడుతోంది. ఆ మాటలు యెవరంటున్నారో తెలుసుకోవాలని 'తలబ్రద్దలు' చేసుకున్నాడు. ఊహుం పురుషోత్తానికి యింకా అదంతా "విడ్డూరం"గానే కన్పిస్తోంది. లేదా నాతో అలా చెప్పాడు. లేదా నేనే అలా అనుకున్నాను.


బిటాలాక్స్

చాక్లెట్ భేది బిళ్లలు. సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తినిచ్చును. వాడుకొనువిధము పొట్లములో నుండును. పొట్లం 2 బిళ్ళలు 1 అణా

అన్ని మందుల షాపులలోను లభ్యమగును.

Stockists :
Messrs, Dadna & Co., P. T., Madras.
Manufacturers :
**BOMBAY TABLET MFG. CO.**
P. O. Box No. 2092. BOMBAY. 2